క్లుప్తంగా

ముగిసిన పైథాన్ ప్రోగ్రామింగ్ వర్క్ షాప్

తాడేపల్లిరూరల్: దుగ్గిరాలలోని ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ విద్యార్థులకు పైథాన్ ప్రోగ్రామింగ్‌పై ఆరు రోజుల పాటునిర్వహిస్తున్న వర్క్‌షాప్ శనివారం ముగిసింది. కళాశాల చైర్మన్ చందు రామారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కళాశాల సంయుక్తంగా నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌లో శిక్షకులు వనిత పైథాన్‌లో వస్తున్న మార్పులు, ప్రోగ్రామ్ సులువుగా ఎలా రాయాలి అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారని అన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరి చందు విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ డాక్టర్ తాడివాక రాఘవేంద్ర విష్ణు పాల్గొన్నారు.

అంతర పంటలతో అత్యధిక లాభాలు



ఫిరంగిపురం: అంతర పంటలు వేయడం ద్వారా అత్యధిక లాభాలు పొందవచ్చని ప్రకృతి వ్యవసాయశాఖ డీపీఎం రాజకుమారి అన్నారు. మండలంలోని 113 తాళ్లూరు, తక్కెళ్లపాడు గ్రామాల్లోని మిరప పంటను శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ద్రవ జీవామృతం తయారు చేసుకునే విధానం దానిని ఏవిధంగా ఉపయోగించాలో రైతులకు వివరించారు. మిరప పంటలో అంతర పంటలుగా ముల్లంగి, కొత్తిమీర, ఉల్లి పంటలు వేయాలని సూచించారు. లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేయడం ద్వారా పచ్చపురుగును నివారించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయశాఖ సిబ్బంది వరలక్ష్మి, వరప్రసాద్, రామకృష్ణ, అన్నమణి, లిఖిత పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన



తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండల పరిధిలోని పేరుకలపూడిలో క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. టీబీ తెనాలి యూనిట్ సూపర్‌వైజర్ పి.రవికుమార్ మాట్లాడుతూ క్షయవ్యాధి అంటువ్యాధి అని, ఇది ఒకరి నుంచి మరొకరికి గాలిద్వారా వ్యాప్తి చెందుతుందని అన్నారు. రెండు వారాలకు పైబడి దగ్గు, జ్వరం, దగ్గినప్పుడు కళ్లె రక్తపు చారలు, బరువు తగ్గిపోవడం, ఆకలి మందగించడం, ఈ లక్షణాలలో ఏ ఒక్కటి ఉన్నా నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని కోరారు. మందులు వాడాలని సూచించారు. పీహెచ్‌ఎం వందనా దేవి మాట్లాడుతూ త్వరలో క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా పెద్దవారికి బి.సి.జి. వ్యాక్సిన్ అందుబాటులో రానున్నదని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి గంపల గంగాధర్, ఎంఎల్‌హెచ్‌పీ కె.మౌనిక, ఏఎన్‌ఎంలు ఎం.మేరీ, లత పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత



తాడేపల్లిరూరల్: కొమ్మారెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో మంగళగిరిలోని చర్మకారులకు, కాటికాపరులకు శనివారం నూతన దుస్తులు, నిత్యావసరాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంటీఎంసీ అడిషనల్ కమిషనర్ బిక్కిరెడ్డి శివారెడ్డి హాజరై క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సైదులు మాస్టర్, శేఖర్, తిరుమలశెట్టి శ్రీను, న్యాయవాది గోవర్ధన్, కొమ్మారెడ్డి సేవా సమితి అధ్యక్షుడు కొమ్మారెడ్డి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పాలిటెక్నిక్ క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక



గుంటూరు ఎడ్యుకేషన్: పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రాంతీయ క్రీడా పోటీల్లో హిందూ ఇంజినీరింగ్ కళాశాల డిప్లొమా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ సీహెచ్. సుబ్బారావు తెలిపారు. అమరావతి రోడ్డులోని కళాశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నల్లపాడులోని ఎంబీటీఎస్, గుజ్జనగుండ్లలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్‌లలో జరిగిన క్రీడా పోటీల్లో తమ విద్యార్థులు బహుమతులు గెలుపొందినట్లు తెలిపారు. 400 మీటర్ల రిలేలో చైతన్య, సుమంత్, రాకేష్, శ్రీనివాస్ జిల్లా స్థాయిలో మొదటి స్థానం, బాలికల విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో వైష్ణవి మనోజ్ఞ ద్వితీయ స్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు. వీరంతా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల్ని కళాశాల కరస్పాండెంట్ చెరువు రామకృష్ణమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ వజ్రాల నర్సిరెడ్డి, పోటీల సమన్వయ కర్త సందీప్‌కుమార్, ఫిజికల్ డైరెక్టర్ క్రోసూరి రవి అభినందించారు.

భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి



విజయకీలాద్రి పర్వతంపై వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకునేందుకు విచ్చేసిన భక్తులు



విజయకీలాద్రిపై ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి దర్శనం

తాడేపల్లి పట్టణ పరిధిలోని విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం అత్యంత వైభవంగా నిర్వహించారు. మంగళగిరి నారసింహుడిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు.

–తాడేపల్లిరూరల్



మంగళగిరి నారసింహుడిని ఉత్తర ద్వారంలో దర్శించుకుంటున్న సమాచార ప్రసార శాఖమంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ



భక్తులకుప్రసాదాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, గంజి చిరంజీవి తదితరులు..

రాజ శ్యామల యాగంలో ఎమ్మెల్యే సుచరిత

తాడికొండ: తాడికొండ భవానీ పీఠంలో జరుగుతున్న రుద్రయాగ రాజ శ్యామల యాగంలో శనివారం ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భవానీ పీఠం వ్యవస్థాపకులు శ్రీ కొల్లిపర నాగకోటేశ్వర శర్మ దంపతులు పూర్ణ కుంభంతో స్వాగతం

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు



మేడికొండూరు: మండలంలోని పేరేచర్ల యాపిల్ ఇంగ్లిష్ మీడియం హైస్కూలులో సెమీక్రిస్మస్ వేడుకలు శనివారం నిర్వహించారు. క్రీస్తుమార్గం అనుసరణీయం అని యాపిల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ మోరపాకుల అజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక పాస్టర్ యేసురత్నం పాల్గొని క్రిస్మస్ దైవ వర్తమానం బోధించారు.

వైఎస్సార్ సీపీ విజయానికి సమష్టిగా పనిచేయాలి

ఎమ్మెల్యే మేకతోటి సుచరిత

తాడికొండ: వైఎస్సార్ సీపీ విజయానికి సమష్టిగా పనిచేయాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత అన్నారు. తాడికొండలోని షిరిడి సాయి పర్తి సాయి మందిరంలోమండల పార్టీ కార్యకర్తలు, నాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అందరికీ సంక్షేమంతో పాటు పారదర్శక పాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలను నెరవేర్చేందుకు మనం ఎంత కష్టపడి పనిచేయాలని కోరారు. 17 గ్రామాల్లో పర్యటించనునన్నట్లు పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో ప్రత్తిపాడు మండలంలో అవసరమైన అన్ని అభివృద్ధి పనులు చేశానని, కష్టాల్లో ఉన్న పలువురికి సాయం అందించేందుకు ఇప్పటి వరకు రూ.10.25 కోట్లు అందించడం జరిగిందన్నారు. తాడికొండ నియోజకవర్గంలో కూడా ప్రతి సమస్యను కచ్చితంగా తీర్చడానికి అవసరమైన ప్రణాళికతో ముందుకెళ్తానని, తనతో పాటు తన భర్త మేకతోటి దయాసాగర్ కూడా అందుబాటులో ఉంటారని వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. పార్టీకి ప్రతి కార్యకర్త ముఖ్యమే అని చెప్పారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి 2024లో తాడికొండ రాజధాని సీటును గెలిచి ముఖ్యమంత్రికి బహుమతిగా ఇవ్వాలని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ చిమటా పూర్ణచంద్రరావు, వైస్ ఎంపీపీ రెడ్డి త్రివేణి, సొసైటీ చైర్మన్ షేక్ నగీనా, పార్టీ మండల అధ్యక్షుడు బొర్రా వెంకటేశ్వరరెడ్డి, గ్రామ అధ్యక్షుడు షేక్ జుబేర్, జేసీఎస్ జిల్లా కన్వీనర్ రమణారెడ్డి, మండల కన్వీనర్ తాళ్ల శ్రీనివాసరెడ్డి, మాజీ యార్డు వైస్ చైర్మన్ భీమవరపు బ్రహ్మారెడ్డి, ఉప సర్పంచి ఉయ్యూరు వెంకటరెడ్డి, నిడుముక్కల సర్పంచి మాదాసు రత్నకుమారి, నాయకులు తాళ్ల శివనాగరాజు, మాజీ ఎంపీపీ బండ్ల పున్నారావు, తోకల నరసింహారావు, తుమ్మల తిరుపతి రెడ్డి, రాఘవరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత

ఇంజినీరింగ్‌కు గణితం ఆయువు పట్టు

ఇస్రో విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ నాగేశ్వరరావు

తాడేపల్లిరూరల్: గణితం ఇంజినీరింగ్‌కు ఆయువు పట్టు అని ఇస్రో విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ బి. నాగేశ్వరరావు అన్నారు. శనివారం తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 3వ అంతర్జాతీయ గణిత సదస్సు సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు గణిత పరిశోధనలపై అవగాహన కల్పించుకోవాలని సూచించారు. ఇతర విభాగాల వారు కూడా గణితం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి గణిత విభాగంతో కలసి సెమినార్లు నిర్వహించడం ద్వారా గణితం ఇతర విభాగాలలో ఏ విధంగా మిళితమై ఉందో విద్యార్థులకు విశదీకరించవచ్చు అని అన్నారు. ఆచార్యులు ప్రదీప్ బ్రాహ్మణ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో గణితంలో మరిన్ని పరిశోధనలు చేసి గణిత విభాగం యొక్క ఉన్నతికి తోడ్పడాలని కోరారు. మూడు రోజులుగా జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులో సుమారు వంద మంది గణిత పరిశోధకులు ప్రత్యక్షంగాను, ఆన్‌లైన్ ద్వారా తమ పరిశోధనా పత్రాలను ప్రదర్శించారు. అనంతరం గణిత విభాగంలో అత్యుత్తమ పరిశోధనలు చేసిన వారిని సత్కరించి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రోవైస్ చాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, ఎఫ్ఇడి డైరెక్టర్ డాక్టర్ ఎ. జగదీష్, గణిత విభాగాధిపతి డాక్టర్ బి.వి. అప్పారావు, ఎఫ్ఈడీ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.శివగంగ ప్రసాద్ పాల్గొన్నారు.



గణితంలో ఉత్తమ పరిశోధనలు చేసిన వారిని సత్కరిస్తున్న శాస్త్రవేత్త నాగేశ్వరరావు

పేదలకు నాణ్యమైన విద్య సీఎం జగనన్న లక్ష్యం

ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత

పొన్నెకల్లు(తాడికొండ): పేదలకు నాణ్యమైన విద్యా బోధన అందించడమే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే, తాడికొండ సమన్వయ కర్త మేకతోటి సుచరిత పేర్కొన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు శనివారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ నాడు- నేడు ద్వారా పాఠశాలలను ఆధునికీకరించడంతో పాటు ట్యాబ్‌లు అందజేసి అందులో బైజూస్ కంటెంట్ ద్వారా చేస్తున్న విద్యాబోధన చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి నూకతోటి మేరిమ్మ, మార్కెట్ యార్డు చైర్మన్ చిమటా పూర్ణచంద్రరావు, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ భీమవరపు బ్రహ్మారెడ్డి, ఎంపీటీసీ నూతక్కి రాణి, పార్టీ గ్రామ అధ్యక్షుడు పప్పుల సీతారామిరెడ్డి, మండల అధ్యక్షుడు బొర్రా వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీపీ బండ్ల పున్నారావు, నిడుముక్కల, కంతేరు సర్పంచులు మాదాసు రత్నకుమారి, బెజ్జం మహేష్ బాబు, ఎంఈఓ తెనాలి ఇందిర, ఎంఈఓ-2 ప్రభాకర్ పాల్గొన్నారు.



ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులతో సుచరిత

ముక్కోటి ఏకాదశి సందర్భంగా వైద్య సేవలు

తాడేపల్లిరూరల్: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం మంగళగిరి పట్టణ పరిధిలోని ఇందిరానగర్ డాక్టర్ వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్‌సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గంజి చిరంజీవి, నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ స్టేట్ నోడల్ అధికారి డాక్టర్ విజయలక్ష్మి ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. క్యాంపులో భక్తులకు అందిస్తున్న వైద్యసేవల గురించి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూషను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ అనూష, డాక్టర్ ఐశ్వర్య, డాక్టర్ నాగేంద్ర, సూపర్‌వైజర్ జయలక్ష్మి పాల్గొన్నారు.



మందులు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గంజి చిరంజీవి

వికాస తరంగిణి ఆధ్వర్యంలో ప్రసాదాలు పంపిణీ

తాడేపల్లిరూరల్: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం వద్ద వికాస తరంగిణి ఆధ్వర్యంలో శనివారం భక్తులు ప్రసాదాలు పంపిణీ చేశారు. తరంగిణి అధ్యక్షుడు నందం జోగేంద్ర చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి డోగిపర్తి శ్రీహరిరావు, లక్ష్మీ భగవంతి సుందరి, శ్రీనివాసరావు, ప్రతినిధులు నందం విజయలక్ష్మి, చెక్కాకృష్ణ, కిషోర్, జవ్వంగుల నారాయణ, జంపని పద్మావతి, బిట్రా దుర్గాప్రసాద్, మానుకొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీసేందుకే ఆడుదాం ఆంధ్రా

ఎమ్మెల్యే మేకతోటి సుచరిత

తాడికొండ: గ్రామీణ ప్రాంతాల్లో మెరికలు కలిగిన ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలికితీసేందుకే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని మాజీ మంత్రి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత అన్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి ఆడుదాం ఆంధ్రా పోటీలు నిర్వహించనున్న నేపథ్యంలో తాడికొండ సత్యసాయి హైస్కూల్‌లో శనివారం యోగా కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ప్రశాంతత పెంపొందించుకోవచ్చని, ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవితంలో ఓ భాగంగా చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న ఈ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని, ప్రతిభ కలిగిన క్రీడాకారులను సమాజానికి అందించేందుకు ఇది ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి యోగాసనాలు వేసిన ఎమ్మెల్యే సుచరిత, షటిల్ బ్యాడ్మింటన్ ఆడి అందరినీ ఉత్సాహ పరిచిన అనంతరం తాడికొండలో అవగాహనా ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి తోకల సరోజినీ, వైస్ ఎంపీపీ రెడ్డి త్రివేణి, సొసైటీ చైర్మన్ షేక్ నగీనా, పార్టీ మండల అధ్యక్షుడు బొర్రా వెంకటేశ్వర రెడ్డి, గ్రామ అధ్యక్షుడు షేక్ జుబేర్, ఉప సర్పంచి ఉయ్యూరు వెంకటరెడ్డి, జిల్లా ఎస్టీసెల్ కార్యదర్శి తోకల నరసింహారావు, మండల ప్రత్యేకాధికారి, పరిశ్రమల శాఖ డీడీ దొడ్డా సుధాకర్, ఎంపీడీఓ అత్తోట దీప్తి, తహసీల్దార్ జీవీఎస్ ఫణీంద్ర బాబు, సొసైటీ డైరెక్టర్ నల్లిబోయిన శ్రీనివాసరావు, కెనరా బ్యాంకు విశ్రాంత మేనేజర్ తుమ్మల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

ఫిరంగిపురం: ప్రభుత్వం అన్నిరంగాలతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ అన్నారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ విద్య, వైద్య, సాంకేతిక, వ్యవసాయ రంగాలతో పాటుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి క్రీడారంగానికి ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించి వారిలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడమే లక్ష్యం అని చెప్పారు. అనంతరం ర్యాలీని జెడ్పీటీసీ సభ్యురాలు డి.కత్తిరేణమ్మ, ఎంపీపీ షేక్ షహేలానర్గీస్ ప్రారంభించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సర్పంచి మేడాబాబు, ఎంపీడీఓ విలియమ్స్, కార్యదర్శి కె.విష్ణువర్ధన్‌రావు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలసి యోగా చేస్తున్న మాజీ మంత్రి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత, ప్రజా ప్రతినిధులు, అధికారులు

డోకిపర్రులో..

మేడికొండూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడదాం ఆంధ్రా పోటీలు శనివారం మండలంలోని అన్నిగ్రామాలలో ఘనంగా ప్రారంభమయ్యాయి. డోకిపర్రు గ్రామ సచివాలయం వద్ద పంచాయతీ సెక్రెటరీ బి.రమేష్, స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. గ్రామస్తులు ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్నారు. ప్రధానంగా మహిళలు ఉల్లాసంగా పాల్గొని ఆడారు. తాడులాగుట, కళ్లగంతల పోటీలు, లెమన్ స్పూన్, యోగాసనాలు, పలురకాల పోటీలు జరిగాయి. కార్యక్రమంలో యానిమేటర్స్ ఉడతా భాగ్యలక్ష్మి, శిరీష, ప్రసన్న, వెల్‌ఫేర్ దివ్య, ఇంజినీరింగ్ అసిస్టెంట్ శర్వాణి పాల్గొన్నారు.

దుగ్గిరాలలో అవగాహన ర్యాలీ

తాడేపల్లి రూరల్: దుగ్గిరాలలో ఆడుదాం ఆంధ్రాపై అవగాహన ర్యాలీ శనివారం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం నుంచి పోలీస్ స్టేషన్ మీదుగా శివాలయం సెంటర్ వరకు ర్యాలీ సాగింది. కార్యక్రమంలో ఎంపీపీ డి.సంతోష రూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు ఎం.అరుణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యానికి ప్రాధాన్యమిస్తూ నాడు- నేడు కింద ప్రభుత్వ పాఠశాలలను, వైద్యశాలలకు నూతన భవనాలు నిర్మిస్తున్నారని, వీటితో పాటు మండల కేంద్రాల్లో డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేసి పేదవారికి ఉచితంగా వైద్యం అందుబాటులోకి తీసుకు వచ్చారని అన్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి అన్ని సచివాలయాల్లో క్రీడలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దేవరపల్లి వీరయ్య, మండల ప్రత్యేక అధికారి జి.విజయలక్ష్మి, మండల విద్యావనరుల అధికారులు కాజా శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, ఈఓపీఆర్‌డీ పి.శ్రీనివాసరావు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు డి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు డి.వీరయ్య, షేక్ సుభాని, షేక్ నాగుర్ పాల్గొన్నారు.



దుగ్గిరాలలో ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ సంతోష రూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు అరుణ



ఫిరంగిపురం.. పోటీలలో పాల్గొన్న మహిళలు



మేడికొండూరులో ర్యాలీలో పాల్గొన్న జెడ్పీటీసీ సభ్యురాలు కత్తిరేణమ్మ, ఎంపీపీ షహేలానర్గీస్

ఖురాన్ కంఠస్థ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు

గుంటూరు ఎడ్యుకేషన్: ఆధ్యాత్మిక విద్య చిన్నతనం నుంచే అలవర్చుకోవడం ద్వారా సమాజంలో ఉత్తములుగా రాణించవచ్చునని జైన్ హైస్కూల్ డైరెక్టర్ మొహ్మద్ మున్నా అన్నారు. సంగడిగుంటలోని జైన్ హైస్కూల్లో శనివారం యునైటెడ్ ఫోరం ఫర్ ఖురాన్ స్టడీస్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎండీ మున్నా మాట్లాడుతూ పవిత్ర ఖురాన్ గ్రంథంలోని అంశాలను ఆచరణలోకి తీసుకోవడం ద్వారా ఇహలోక, పరలోకాల్లో సైతం విజయవంతం కావచ్చని చెప్పారు. ఆధ్యాత్మికతను ప్రతి ఒక్కరూ కలిగి ఉండడం వల్ల శాంతి సౌభ్రాతృత్వం దయ, కరుణ వంటి విషయాలు చిన్నతనం అలవడతాయని తెలిపారు. యునైటెడ్ ఫోరం ఫర్ ఖురాన్ స్టడీస్ సెమీఫైనల్, ఫైనల్ పోటీల్ని సైతం నిర్వహిస్తూ సమాజంలో మంచిని పెంపొందించే విధంగా కార్యక్రమాలు రూపొందించడంపై అభినందనలు తెలిపారు. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులు క్వార్టర్ ఫైనల్, సెమీ ఫైనల్‌తో పాటు ఫైనల్స్‌కు వెళతారని పేర్కొన్నారు. విజేతలకు ప్రముఖులతో నగదు బహుమతి అందిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో యునైటెడ్ ఫోరం ఫర్ ఖురాన్ స్టడీస్ జిల్లా అధ్యక్షుడు జహీర్, సభ్యులు హిదాయతుల్లా బేగ్, అలీమ్, ముస్లిం ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థినికి సర్టిఫికెట్ అందజేస్తున్న ఎండీ మున్నా, యునైటెడ్ ఫోరం ఫర్ ఖురాన్ స్టడీస్ సభ్యులు

■పౌష్టికాహారం పంపిణీ

గుంటూరు మెడికల్: హెచ్‌ఐవీ బాధితులు క్రమం తప్పకుండా ఏఆర్టీ మందులు వాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా జీవిత కాలాన్ని పొడిగించుకోవడంతో పాటు, ఆరోగ్యంగా జీవించవచ్చని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ లంకపల్లి మధుసూదనరావు సూచించారు. స్థానిక మంగళదాస్‌నగర్‌లోని హ్యాపెన్ కార్యాలయంలో హెచ్‌ఐవీ బాధితుల మధ్య జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏసు క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించాలని, ఆయన మార్గం అనుసరణీయమని పేర్కొన్నారు.